TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్


People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 113 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, మార్చి 24, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు.. అడ్డాగా మార్చారు

- ఐదేళ్లలో గంజాయివనంగా మారిన ఏపి
- జగన్ పాలనలో సర్వనావనం అయ్యింది
- రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తులు
- ఓట్లు చీలకుండా ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి
- టిడిపి వర్క్ షాప్‌లో శ్రేణులకు చంద్రబాబు పిలుపు



విజయవాడ, మార్చి23(పీపుల్స్ మోటివేషన్) :

విశాఖ డ్రగ్స్ కేసులో నిందితులుగా ఉన్నది వైసీపీ నాయకులేనని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరోమారు ఆరోపించారు. వైసీపీ నాయకులతో నిందితులకు సంబంధాలు ఉన్నాయనే విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు. విజయవాడ టీడీపీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ.. కూనం వీరభద్రరావుకు వైసీపీ నాయకులతో సంబంధాలున్నాయన్నారు. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో జగన్, వైసీపీ నేతల ఫోటోలు ఉన్నాయని.. దీనికి సమాధానం చెప్పకుండా తిరిగి తమపై దాడి చేసేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. గతంలో కాకినాడ ఎమ్మెల్యే డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటే.. ఆ కేసులో ఇప్పటిరవకు ఎటువంటి పురోగతి లేదన్నారు. వైసీపీ నేతల అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని.. ఈ ఎన్నికల్లో ప్రజలు జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. డ్రగ్స్ మాఫియా నుంచి ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకోవల్సిన అవసరం ప్రజలపైనే ఉందన్నారు. ఇకపోతే ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమని, ఎన్నికల యుద్ధంలో గెలిచి తీరాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

2

# పి.గన్నవరం, పోలవరం జనసేన అభ్యర్థుల ఖరారు

- గిడ్డి సత్యనారాయణ, బాలరాజులకు టిక్కెట్ల కేటాయింపు
- ఎపి భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలని పవన్ వెల్లడి

అమరావతి,మార్చి23(పీపుల్స్ మోటివేషన్):

అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం, పోలవరం అసెంబ్లీ అభ్యర్థులను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఖరారు చేశారు. గిడ్డి సత్యనారాయణ పి.గన్నవరం, బాలరాజును పోలవరం నుంచి ఎంపిక చేశారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన పొత్తులో భాగంగా తొలుత పి.గన్నవరం టికెట్‌ను టీడీపీకు కేటాయించిన విషయం తెలిసిందే. మహాసేన రాజేశ్‌ను అభ్యర్థిగా ఖరారు చేశారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో ఆ సీటును జనసేనకు కేటాయించారు. పి.గన్నవరం నియోజకవర్గ నేతలతో శనివారం జనసేన కార్యాలయంలో పవన్ సమావేశం నిర్వహించారు. పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గిడ్డి సత్యనారాయణకు ఎన్నికల నియమావళి, నిబంధనలతో కూడిన పత్రాలను అందజేశారు. అభ్యర్థులను ప్రకటించిన అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలు ఏపీ దశదిశను నిర్దేశించేవని.. ప్రతి స్థానం కీలకమేనని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ నేతలు దౌర్జన్యాలు, అక్రమాలకు పాల్పడి కనీసం నామినేషన్ వేసే పరిస్థితి కూడా లేకుండా చేశారని అన్నారు. వాటిని తట్టుకొని పి.గన్నవరం నియోజకవర్గంలో జనసేన నాయకులు అంతా ఒక మాట మీద నిలబడ్డారని చెప్పారు. స్థానిక రాజకీయ పరిణామాలకు అనుగుణంగా ఇతర పక్షాలతో కలసి సత్తా చాటారని తెలిపారు. ఇదే స్ఫూర్తిని సార్వత్రిక ఎన్నికల్లో కూడా కొనసాగించాలని చెప్పారు. పి.గన్నవరం నియోజకవర్గంలో ఖచ్చితంగా జనసేన గెలుస్తుందని పవన్ కళ్యాణ్ ధీమా వ్యక్తం చేశారు.



## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746

# అన్నపూర్ణ లాంటి ఎపి డ్రగ్స్‌కు అడ్డా

- గత పదేళ్లలో ఉడ్తా ఆంధ్రప్రదేశ్ గా మార్పు
- పిసిసి చీఫ్ షర్మిల ఘాటు విమర్శలు

అమరావతి,మార్చి23(పీపుల్స్ మోటివేషన్):

ఆంధ్రప్రదేశ్ అంటే దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణ.. ఇప్పుడు యువతకు మత్తు సరఫరా చేసే డ్రగ్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి, హెరాయిన్, కొకైన్ ఏది కావాలన్నా దొరికే ఉడ్తా ఆంధ్రప్రదేశ్‌గా మారిందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ వైపు ఉన్నాయని వివరించారు. గత 10 ఏళ్లలో రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాలకు కేరాఫ్ గా మార్చేశారని షర్మిల విరుచుకుపడ్డారు. డ్రగ్స్ రవాణా, వాడకంలో నంబర్ వన్ అనే ముద్ర పడిందన్నారు. '25 వేల కేజీల మాదక ద్రవ్యాలు బ్రెజిల్ నుంచి విశాఖ తీరం చేరాయి. తమ తప్పు లేదని ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్రాల నిఘా వ్యవస్థ సాయం లేకుండా వేల కోట్ల డ్రగ్స్ తీరానికి ఎలా చేరుతాయి? డ్రగ్స్ మాఫియాతో లింకులు లేకుంటే ఇది సాధ్యమయ్యే పనేనా? మీ అండ దండలతో డ్రగ్స్ రవాణాలో ఏపీ సేఫ్ హెవెన్‌గా మారింది. తెర వెనుక ఎవరున్నా నిజాలు నిగ్గు తేల్చాలని సీబీఐని కోరాం. ఆసియాలో అతి పెద్ద డ్రగ్ డీల్ మాఫియా వెనుక ఎవరున్నారో తేల్చాలి. పారదర్శక విచారణ కోసం సిట్టింగ్ జడ్జితో కమిటీ వేయాలి అని' కేంద్ర ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.




# తెలంగాణ తరహాలో ఫోన్ ట్యాపింగ్‌లు

- సంచలన ఆరోపణలు చేసిన టిడిపి నేత బోండా ఉమ

అమరావతి,మార్చి23(పీపుల్స్ మోటివేషన్):

కొందరు ఏపీ పోలీస్ ఉన్నతాధికారులు టీడీపీ – జనసేన – బీజేపీ నేతల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని తెలుగుదేశం సీనియర్ నేత బోండా ఉమ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ తరహాలో ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందన్నారు. శనివారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలుగుదేశం విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని చిన్ని ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు ఆధారాలను బయట పెట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్, బీజేపీ చీఫ్ పురందేశ్వరి ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని జగన్ ప్రభుత్వంపై బోండా ఉమ అభియోగాలు మోపారు. ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ సీతారామాంజనేయులు నేతృత్వంలో ఫోన్ల ట్యాపింగ్ పక్రియ జరుగుతోందని అన్నారు. గతంలో తాము ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నామని మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గుడివాడ అమర్నాథ్ చెప్పారని అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం పెగాసెస్ సాఫ్ట్‌వేర్ కొనుగోలు చేసినప్పుడే ఏపీ సీఎం జగన్ అదే తరహా సాఫ్ట్ వేర్ కొనుగోలు చేశారని సంచలన కామెంట్స్ చేశారు.

## ఆంధ్రప్రదేశ ఓపెన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

A.P. OPEN SCHOOL SOCIETY

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

### DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# విచారణకు సహకరించని ఎమ్మెల్సీ కవిత

**రౌస్ అవెన్యూ కోర్టుకు వివరించిన ఇడి**
**కవితకు మరో మూడ్రోజుల కస్టడీ పొడిగింపు**
**కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపర్చిన ఇడి**
**ఐదు రోజుల కస్టడీ కోరగా మూడ్రోజులకు అనుమతి**
**ఆమె ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నామన్న అధికారులు**
**రక్తపోటు పెరిగిందని కోర్టుకు వివరించిన కవిత లాయర్లు**

న్యూఢిల్లీ, మార్చి23(పీపుల్స్ మోటివేషన్) :



ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పొడిగించింది. అలాగే ఆమెకు మెడికల్ చెకప్ చేయిస్తున్నామని ఇడి కోర్టుకు వివరించింది. కస్టడీ ముగియడంతో శనివారం కోర్టులో కవితను హాజరు పర్చిన ఇడి, మరో ఐదు రోజుల కస్టడీ కోరింది. అయితే కోర్టు కేవలం మూడ్రోజులు మాత్రమే అనుమతించింది. అంతకుముందు తమ విచారణకు కవిత సహకరించడం లేదని ఈడీ ఆరోపించింది. సమీర్ మహీంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ.కోట్లలో కిక్ బ్యాక్‌లు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్‌గ్రూప్‌కు రూ.100కోట్లు చేరాయని ఆరోపించింది. కవిత ఫోన్ డేటాను తొలిగించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ కోర్టుకు తెలియజేసింది. అలాగే ఆమె కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదని ఈడీ తరఫు లాయర్ ఆరోపించారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబంధించిన వివరాలు అడినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని ఈడీ పేర్కొంది. కవితను ఆమె మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ నివేదికతో విచారిస్తున్నామని ఈడీ తరఫు లాయర్ తెలియజేశారు. సోదాల్లో మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన కవిత ఈ కేసుల రాజకీయ కోణంలో కుట్ర కేసుగా అభివర్ణించారు. ప్రస్తుతం కవిత ఈడీ విచారణను ఎదుర్కుంటున్నారు. అయితే విచారణ సమయంలో కవిత తీవ్రమైన రక్తపోటును ఎదుర్కుం టున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితికి సంబంధించి పీఎంఎల్ఏ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మందులు వాడుతున్నప్పటికీ రక్తపోటు నియంత్రణలోకి రావడం లేదని, ఈడీ అధికారులు వైద్య పరీక్షలు నివేదికలు అందించడం లేదని పిటిషన్‌లో తెలిపారు. వైద్య పరీక్షలు నివేదికలిచ్చేలా ఈడీకి ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానంలో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మెడికల్ రికార్డ్స్ రిపోర్ట్స్ అందించాలంటూ ఎమ్మెల్సీ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈనెల 15 నుంచి కవిత ఈడీ కస్టడీలో ఉన్నారు. కస్టడీలో తనకు నిర్వహించిన మెడికల్ రిపోర్ట్స్ అందించాలని పిటిషన్‌లో కోరారు. అరెస్ట్ అయిన 15వ తేదీ నుంచి హైపర్ టెన్షన్‌తో కవిత ఇబ్బంది పడుతున్నారు. 15న న్యాయమూర్తి ముందు హాజరుపరిచిన సమయంలోనే హైపర్ టెన్షన్ విషయాన్ని తన న్యాయవాదికి కవిత చెప్పారు. ఆ విషయాన్ని కవిత తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో కవిత తరపు న్యాయవాదు లకు మెడికో లీగల్ రిపోర్ట్ అందించాలని ఈడీని న్యాయమూర్తి ఆదేశించారు. అయితే కోర్టు ఆదేశించిన తర్వాత కూడా కేవలం 15 ,16వ తేదీల మెడికల్ రిపోర్ట్ మాత్రమే అందించారని కవిత పిటిషన్‌లో వెల్లడించారు. తన తరపు న్యాయవాదులు కోరినప్పటికీ కస్టడీలోకి తీసుకున్నప్పటి నుంచి మెడికో లీగల్ రిపోర్ట్‌లు అందించలేదని తెలిపారు. 15, 16వ తేదీల్లో అందించిన మెడికల్ రిపోర్ట్స్‌లో రక్తపోటు 186/103 గా ఉందని, రక్తపోటు నియంత్రణ కోసం చిన్నపాటి ఇంజక్షన్ ఇచ్చినప్పటికిని రక్తపోటు 146/96 గా ఉందని ఎమ్మెల్సీ పిటిషన్‌లో పేర్కొన్నారు. హైపర్ టెన్షన్ తగ్గించేందుకు మెడిటేషన్ చేస్తున్నప్పటికీ తగిన ఫలితాలు కనిపించడం లేదని తెలిపారు. కస్టడీలో హైపర్ టెన్షన్ నియంత్రణలోకి రావడం లేదని.. 15వ తేదీ నుంచి అన్ని వైద్య పరీక్ష నివేదికను అందించాలని కవిత తన పిటిషన్ కోరారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత ఈడీ కస్టడీ విచారణ శనివారంతో ముగియనుండగా ఇడి కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పెంచింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ కస్టడీ మరో మూడ్రోజులు పొడిగించడం జరిగింది. అరెస్ట్ తర్వాత ఏడు రోజులపాటు ఈడీ కస్టడీకి తీసుకున్న సంగతి తెలిసిందే. కస్టడీ ముగియడంతో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ఈడీ అధికారులు హాజరు పరిచారు. విచారించాల్సింది ఇంకా చాలా ఉందని.. ఈ కస్టడీలో కవిత నుంచి ఎలాంటి సమాచారం రాలేదని కోర్టుకు తెలపడంతో మూడ్రోజులపాటు కస్టడీకి న్యాయస్థానం ఒప్పుకుంది. కాగా.. ఐదు రోజుల కస్టడీ కావాలని కోరగా కోర్టు మాత్రం మూడ్రోజులకే అనుమతిచ్చింది. ఇదే కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను కూడా ఆరు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరారు. దీని బట్టి చూస్తే కేజీవ్రాల్, కవితను కలిపి విచారించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ నెల 15న ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత శనివారం ఆమెకురు వారం రోజులపాటు రౌస్ అవెన్యూ కోర్టు కస్టడీ విధించింది. నేటితో కస్టడీ ముగియడంతో మధ్యాహ్నం 12.30 గంటలకు మళ్లి కోర్టులో ప్రవేశపెట్టనుంది. కాగా, హైదరాబాద్‌లోని కవిత బంధువుల ఇండ్లపై ఈడీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అదుపులో ఉన్న కవిత.. కోర్టుకు వెళ్లే ముందు మీడియాతో మాట్లాడారు. తనపై కావాలని తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఇది నకిలీ కేసు అని, పొలిటికల్ కుట్ర అని ఆరోపించారు. విచారణ సమయంలో అడిగిందే మళ్లీమళ్లీ అడుగుతున్నారని అన్నారు. ఈ కేసుపై చట్టపరంగా పోరాడుతామని అన్నారు. కవితను మరో ఐదు రోజుల పాటు ఈడీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరింది. మెడికల్ టెస్టులు నిర్వహిస్తున్నామని కోర్టుకు ఈడీ వివరించింది. ఈడీ కస్టడీలో ఉన్న కవితను చూసేందుకు ఆమె భర్త అనిల్, ఇద్దరు కుమారులు రౌస్ అవెన్యూ కోర్టుకు వచ్చారు. బీఆర్ఎస్ నేతలు కూడా కోర్టు వద్దకు వచ్చారు. ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, సురేష్ రెడ్డి, మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పలువురు జాగృతి, బీఆర్ఎస్ శ్రేణులు వచ్చారు.

# రాష్ట్రాన్ని డ్రగ్‌కు అడ్డాగా మార్చారు

- **ఐదేళ్లలో గంజాయివనంగా మారిన ఎపి**
- **జగన్ పాలనలో సర్వనావనం అయ్యింది**
- **రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తులు**
- **ఓట్లు చీలకుండా ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి**
- **టిడిపి వర్క్ షాప్‌లో శ్రేణులకు చంద్రబాబు పిలుపు**

విజయవాడ, మార్చి23(పీపుల్స్ మోటివేషన్) :

విశాఖ డ్రగ్స్ కేసులో నిందితులుగా ఉన్నది వైసీపీ నాయకులేనని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరోమారు ఆరోపించారు. వైసీపీ నాయకులతో నిందితులకు సంబంధాలు ఉన్నాయనే విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు. విజయవాడ టీడీపీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ.. కూనం వీరభద్రరావుకు వైసీపీ నాయకులతో సంబంధాలున్నాయన్నారు. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫెక్సీల్లో జగన్, వైసీపీ నేతల ఫోటోలు ఉన్నాయని.. దీనికి సమాధానం చెప్పకుండా తిరిగి తమపై దాడి చేసేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. గతంలో కాకినాడ ఎమ్మెల్యే డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటే.. ఆ కేసులో ఇప్పటిరవకు ఎటువంటి పురోగతి లేదన్నారు. వైసీపీ నేతల అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని.. ఈ ఎన్నికల్లో ప్రజలు జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. డ్రగ్స్ మాఫియా నుంచి ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకోవల్సిన అవసరం ప్రజలపైనే ఉందన్నారు. ఇకపోతే ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమని, ఎన్నికల యుద్ధంలో గెలిచి తీరాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చంద్రబాబు అధ్యక్షతన విజయవాడలో జరిగిన టీడీపీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల్లో పొత్తు పెట్టుకోలేదని.. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసి ముందుకెళ్తున్నామన్నారు. వైసీపీ కుట్రలను రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలన్నారు. గెలుపే ధ్యేయంగా ముందుకెళ్లాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరఫున ఏ అభ్యర్థి పోటీ చేసినా గెలిపించాలని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. రాజకీయ పార్టీ ప్రయోజనం కోసమో.. గెలిచే అభ్యర్థుల ప్రయోజనాల కోసం తాను ఆలోచించడం లేదని రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఆలోచిస్తున్నట్లు చెప్పారు. గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టడమే తన ముందున్న లక్ష్యమని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చాలా కసరత్తు తర్వాత అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు. సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలో ఎప్పటినుంచో ఉంటున్న కొందరికి టికెట్లు ఇవ్వలేకపోయామని.. వైసీపీని బలంగా ఎదుర్కొనేందుకు కొన్ని నిర్ణయాలు తీసుకోవల్సి వచ్చినట్లు చంద్రబాబు వివరించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రతి కార్యకర్త, ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్లు చీలకూడదనే లక్ష్యంతో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ముందుకు వచ్చారని మన లక్ష్యం కూడా అదేనని చంద్రబాబు తెలిపారు. పొత్తులపై అసత్యాలు ప్రచారం చేస్తూ వైసీపీ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మకుండా.. కూటమి అభ్యర్థులనే రాష్ట్ర వ్యాప్తంగా గెలిపించాలని కోరారు. తాను 160 నియోజకవర్గాల్లో 160 సభల్లో పాల్గొంటానని.. 160 నియోజకవర్గాల్లో కూటమిని గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని టిడిపి అధినేత చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో రౌడీయిజం, అధికార దుర్వినియోగం కనిపిస్తోందని చెప్పారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే తాము పొత్తు పెట్టుకున్నామని అదే అభిప్రాయంతో జనసేన ముందుకు వచ్చిందని తెలిపారు. పద్ధతి ప్రకారం రాజకీయం చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని అన్నారు. పొత్తులో భాగంగా 31 మందికి సీట్లు ఇవ్వలేకపోయామని సీట్లు రానివారు కష్టపడలేదని కాదు.. రాష్ట్రంకోసం త్యాగం చేస్తున్నారని చంద్రబాబు అన్నారు.

# ఢిల్లీలో రౌడీయిజం మొదలయ్యింది

**కేంద్రం తీరుపై ఆప్ నేతల ఆగ్రహం**

న్యూఢిల్లీ, మార్చి23(పీపుల్స్ మోటివేషన్) :

లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ అరెస్ట్ తర్వాత ఆప్ నేతల నిరసనలు మిన్నంటాయి. కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని మోదీ లక్ష్యంగా ఆప్ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఆప్ మంత్రులను అధికార నివాసాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆ పార్టీ నేత సౌరభ్ భరద్వాజ్ ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రజల్లోకి వెళ్లేందుకు అడ్డుకోవడం సరికాదని మండిపడ్డారు. 'ఢిల్లీలో రౌడీయిజం మొదలైంది. పోలీసుల చర్యలో అర్థమవుతోంది. ఇక్కడ శాంతి భద్రతలు అమల్లో లేవు. మీరు మమ్మల్ని పార్టీ ఆఫీసు వెళ్లేందుకు అడ్డుకుంటున్నారు. తమ పార్టీ అభ్యర్థులు లోక్ సభ ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి..? తమను నియంత్రించే అధికారం పోలీసులకు ఎక్కడి నుంచి వచ్చింది. తమ పార్టీ నేతలపై జరుగుతున్న వివక్ష గురించి కేంద్ర ఎన్నికల సంఘం కలుగజేసుకోవాలి. ఇదే అంశం గురించి మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరాం. ఢిల్లీలో పోలీసుల దూకుడుపై ఈసీ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాం అని' సౌరభ్ భరద్వాజ్ ట్వీట్ చేశారు. పార్టీ కార్యాలయానికి సీల్ వేయడం ఏంటీ అని మంత్రి అతిషి మండిపడ్డారు. ఇది రాజ్యాంగాన్ని విస్మరించడమేనని విరుచుకుపడ్డారు. ఓ జాతీయ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చేందుకు ఆంక్షలు విధిస్తారా..? ఇదే అంశంపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘాన్ని సమయం కోరామని సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# గంజాయి,డ్రగ్స్ రాజధానిగా విశాఖ

**జగన్ పాలనపై విరుచుకు పడ్డ బిజెపి నేత**

విశాఖపట్నం, మార్చి23(పీపుల్స్ మోటివేషన్) :

విశాఖ గంజాయి, డ్రగ్స్‌కు రాజధానిగా మారిందని బీజేపీ విష్ణుకుమార్ రాజు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. భారతదేశంలో గంజాయి, డ్రగ్స్ ఎక్కడ దొరికినా మూలాలు మాత్రం ఏపీలోనే ఉంటున్నాయన్నారు. విద్యార్థులు గంజాయికి బానిసలు అవుతున్నారన్నారు. గంజాయి కంట్రోల్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విశాఖ పోర్టులో దొరికిన డ్రగ్స్‌పై లోతైన విచారణ చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ డగ్స్ వ్యవహారంపై కులాలకు ఆపాదించడం సరైన పద్ధతి కాదన్నారు. ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరికి , వారి బంధువులకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కేవలం బీజేపీపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఐను అడ్డుకున్న ఘనత జగన్ మోహన్ రెడ్డిదే అంటూ వ్యాఖ్యలు చేశారు. 18 కేసులు ఉన్న వ్యక్తి ఏపీకి ముఖ్యమంత్రిగా ఉండడం బాధాకరమన్నారు. విశాఖ ఎయిర్ పోర్టులో చంద్రబాబుపై కోడిగుడ్లు వేసిన పార్టీ వైసీపీ అంటూ విరుచుకుపడ్డారు. కేకే రాజు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని.. కేకే రాజు చేస్తున్న పనులు ప్రజలందిరికి తెలుసన్నారు. మహిళలు అంటే తనకు అపారమైన గౌరవం ఉందన్నారు. తన వలన మహిళలు ఎవ్వరైనా ఇబ్బంది పడితే క్షమాపణ చెబుతున్నట్లు తెలిపారు. మహిళల పుస్తులును జగన్ తెంచుతున్నారని విష్ణుకుమార్ రాజు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# బోడెకు టిక్కెట్ ఎలా ఇస్తారు: దేవినేని స్మిత

విజయవాడ, మార్చి23(పీపుల్స్ మోటివేషన్) :

కృష్ణా జిల్లాలోని పెనమలూరు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బోడె ప్రసాదు ప్రకటించడం పట్ల టిడిపి రాష్ట్ర మహిళ నేత దేవినేని స్మిత ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. 'పెనమలూరు టికెట్ బోడే ప్రసాద్ కి కేటాయించారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న తమకు కేటాయించకపోవడానికి కారణం ఏంటని' ప్రశ్నించారు. వెన్నుపోటు రాజకీయాలు చేయడం టీడీపీకి అలవాటుగా మారిందన్నారు. బోడే బ్లాక్మెయిలకు చంద్రబాబు భయపడ్డారని ఘాటు విమర్శలు చేశారు.

# బీసీల డిమాండ్లు పరిష్కరించాలి

**రాజకీయ పార్టీలు బీసీలకు పది సీట్లు ఇవ్వాలి**
**బీసీ జోడో యాత్రను ప్రారంభించిన కృష్ణయ్య**

హైదరాబాద్, మార్చి23(పీపుల్స్ మోటివేషన్) :

బీసీల డిమాండ్లు పరిష్కరించాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కోరారు. జాతీయ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన బీసీ జోడో యాత్రలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు పది సీట్లు ఇవ్వాలని, బీసీ డిమాండ్లపై విధానపరమైన ప్రకటన చేసి తమ మేనిఫెస్టోలలో చేర్చాలని అన్నారు. 15 లక్షల ఉద్యోగాల భర్తీకి సానుకూలంగా ఉన్న పార్టీలకే మద్దతు ఇస్తామని, బీసీలకు టికెట్లు ఇచ్చిన పార్టీలకే ఎన్నికల్లో అండగా నిలుస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు తీరని అన్యాయం చేసిందని, సంపన్న వర్గాలకు పెద్ద పీటవేసిందని మండిపడ్డారు. ఫీజు బకాయిలు, ఉపకార వేతనాల చెల్లింపులో రాష్ట్ర సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, పేద, బలహీన వర్గాల విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్రలు పన్నుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి ప్రత్యేక బ్జడెట్ కేటాయించడానికి మనసు రావడం లేదని, ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తూ తీరని ద్రోహం చేస్తుందని విమర్శించారు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని, 50 శాతం ఎంపీ స్థానాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్, గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, నందగోపాల్, రాజ్‌కుమార్, అంజి, ప్రవీణ్‌ముదిరాజ్, ఉదయ్, రోహిత్, నాగరాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీ స్కీమ్ స్కామ్

**అధికారుల విచారణలో పలు వివరాల వెల్లడి**

హైదరాబాద్, మార్చి23(పీపుల్స్ మోటివేషన్) :

గొర్రెల పంపిణీ స్కీమ్ స్కామ్ కేసులో జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప , అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్యలను అవినీతి నిరోధక శాఖ అధికారులు మొదటి రోజు కస్టడీలో విచారించారు. ఉదయం 11 గంటల నుంచి బంజారాహిల్స్ ఏసీబీ కార్యాలయంలో ఈ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా.. అంజిలప్పకు, కాంట్రాక్టర్ మోయిదుద్దీన్‌కి గల సంబంధాలపై ఆరా తీశారు. వీళ్లిద్దరు కలిసి ఏకంగా రూ.2.10 కోట్ల నిధులను కొట్టేశారని ఏసీబీ గుర్తించింది. గొర్రెల పంపిణీ స్కీమ్‌లో విడుదలైన నిధులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదే సమయంలో.. అంజిలప్ప ఆస్తులపై కూడా విచారిస్తున్నారు. మొత్తం ఐదు రోజుల పాటు అంజిలప్పను ఏబీబీ విచారించనుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కస్టడీ విచారణకు కోర్టు అనుమతి ఇచ్చింది. సాయంత్రం 6 గంటలకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించాలని న్యాయస్థానం ఆదేశించింది.

పీపుల్స్ మోటివేషన్
People's Motivation
తెలుగు దినపత్రిక
ఆదివారం । మార్చి । 24 । 2024



# సైబర్ క్రైమ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రచార కార్యక్రమం

- పాల్గొన్న ఏపీ బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

దేశ వ్యాప్తంగా రోజురోజుకీ సైబర్ క్రైమ్ నేరాల సంఖ్య పెరిగిపోతుంది. ఆన్ లైన్ లో ప్రచారాల పేరుతో, బ్యాంక్ ల లోన్ పేరుతో అపరిచితులు ఫోన్ కాల్స్ రావడంతో పాటు, పిన్ నంబర్స్, మెసేజ్ వచ్చింది చెప్పండి అని వాయిస్ కాల్స్ తో ఆన్ లైన్ చోరీలు వంటి విషయాల్లో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అంటూ తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం పరిధిలో పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక భద్రాచలం రైల్వే స్టేషన్ రోడ్ కూడలిలో యువత తో పాటు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము నుండి భద్రాచలం ఆలయం శ్రీ సీతా దేవి సమేత శ్రీరామ చంద్రుని, ఆంజనేయుని దర్శించుకొని ఆశీస్సులు తెలుసుకోవడానికి వచ్చిన పూర్వ సివిల్స్ విద్యార్థి,ఏపీ బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున పాల్గొన్నారు. మీడియా వేదికగా కొట్టె మల్లికార్జున మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో మరొక్కసారి బిజెపి రాష్ట్రంలో ఒక్కసారి బిజెపి ఏపీ , తెలంగాణలో రావాలని ,మూడవ సారి మోడీ ప్రధాని అవ్వాలని, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు శ్రీ కిషన్ రెడ్డి మరలా సికింద్రాబాద్ ఎంపీ గా గెలుపొంది మరలా కేంద్ర మంత్రి అవ్వాలనే కోరికతో భద్రాచలం ఆలయంను దర్శించి మొక్కు తీర్చుకోవడం జరిగింది. అలాగే సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరాల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని పేర్కొంటూ,సైబర్ నేరాల మోసాలు గురించి పలు సూచనలను ప్రజలు, విద్యార్థులు, యువత, మహిళలకు ఇస్తూ ,ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా భారతదేశం అత్యధికంగా యువకులు కలరు, యువజనాభా ఎక్కువగా ఉన్న మన దేశంలో ఎక్కువ మంది యువతీ యువకులు మద్యానికి, డ్రగ్స్ కు బానిసై మద్యం, డ్రగ్స్ మత్తులో భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు అలాంటి వాళు ్ళ అందరూ మారాలనే ఉద్దేశ్యంతోనే పోలీస్ అధికార్లతో పాటు, సామాజిక స్పృహ ఉన్న వ్యక్తులతో ప్రచార కార్యక్రమం నిర్వహించి వారిలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాం అని కొట్టె మల్లికార్జున తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం పోలీసు అధికార్లకు బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికార్లు, సామాజిక కార్యకర్త సుమలత, ప్రకాష్ రెడ్డితో పాటు, భద్రాచలం ప్రాంతానికి చెందిన మహిళలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పాఠశాలలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, గుడ్ టచ్ & బ్యాడ్ టచ్ గురించి అవగాహన సదస్సులు





**కర్నూలు, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

20-03-2024 నుంచి 23-03-2024 వరకు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్ నందు ఇంటర్న్ షిప్ గా చేరిన న్యాయ విద్యార్థులు, పారా లీగల్ వాలంటీర్స్ (యాసిన్ బేగం, బి. సుదీంద్ర శ్రీనివాస్, షేక్ జునైద్, ఎ.ఎస్.ధరణి, ఇ.నరేష్ కుమార్, బి.చంద్రశేఖర్ ఆజాద్ పాఠశాలలకు వెళ్ళి అక్కడి విద్యార్థులకు బాల్య వివాహాలు, బాల కార్మికులు, గుడ్ టచ్ %థ% బ్యాడ్ టచ్, స్నేహపూర్వక స్వభావం మరియు సోదరభావం మరియు దేశభక్తి ని గురించి అవగాహన సదస్సులు క్రింది తెలిపిన పాఠశాలలలో నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్.రెమాటా, ఉల్చల, దిన్నెదేవరపాడు, పసుపుల, మునగలపాడు, స్టాంతన్‌పురము, జి.సింగవరం, పంచలింగాల, ఎం.పి.ఎల్.హెచ్.ఎస్.(యు) బుదవారపేట, కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ ఎం.సి.హెచ్.ఎస్ బండ్లమెట్ట, కర్నూలు, ఎం.సి.హెచ్.. ఎస్విఆర్..కాలనీ, బిఆర్.అంబేద్కర్ మెమో ఎం.సి.హెచ్.ఎస్., జోహరపురము, కర్నూలు, ఎం.సి.హెచ్.ఎస్(యు), ఖడక్‌పురా సెయింట్ మేరీస్ ఎయిడెడ్ స్కూల్, చిల్డ్రన్స్ పార్క్ ఎదురుగా, కర్నూలు, శ్రీ టంగుటూరి ప్రకాశం, ఎం.సి.హెచ్.ఎస్, ప్రకాష్ నగర్, కర్నూలు ఎం.పి.ఎల్.హెచ్.ఎస్, సి-క్యాంప్, కర్నూలు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం...

- ఆర్.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్

**నంద్యాల, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం నాడు నంద్యాలలో భగత్ సింగ్ 93 వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధనలో విద్యార్థులు యువకులు ముందుకు సాగాలని. దేశంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అరాచకాలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. భగత్ సింగ్ 23 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర కోసం అనేక పోరాటాలు చేసినటువంటి ఘనత భగత్ సింగ్ దక్కిందన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఢిల్లీ నడి వీధుల్లో ఎర్ర కాగితాలు పంచుతూ ప్రజల్లో స్వాతంత్రం పై చైతన్యం నింపాడు. దేశ ప్రజల విముక్తి కొరకై బ్రిటిష్ తెల్ల దొరలు వారిని ఎదిరించి వాళ్లకు వ్యతిరేకంగా పార్లమెంటులో నినాదాలు చేస్తూ భారతదేశ విప్త కోసం పోరాడి వీర మరణం పొందారు. విద్యార్థులుగా యువకులుగా మనం కూడా నాణ్యమైన చదువు కోసం. ఉపాధి కోసం. నిరుద్యోగి యువతీ యువకులు చేయి చేయి కలిపి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసి మన హక్కుల కోసం పోరాడాలన్నారు. భగత్ సింగ్ ఆశయాలు కోసం రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ అలుపెరగని పోరాటాలు చేస్తుందని ఆయన స్ఫూర్తితో రాబోయే రోజుల్లో విద్యార్థులు పక్షాన పోరాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖను డ్రగ్స్‌కు కేరాఫ్ అడ్రెస్‌గా మార్చింది వైసీపీ

- వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాకు అడ్డు లేకుండా పోయింది.
- విదేశాల నుంచి పెట్టుబుడులు తీసుకుని రమ్మంటే జగన్ అండ్ కో డ్రగ్స్ తీసుకుని వస్తున్నారు
- టీడీపీ నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి

**నంద్యాల, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**



డ్రగ్ మాఫియా వల్ల యువత భవిత చిద్రమవుతోందని, ఈ డ్రగ్ మాఫియాకు మూలకారణం వైసీపీ ప్రభుత్వమేనని, నంద్యాల పార్లమెంట్ కూటమి అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. ఈ మేరకు మీడియాకు ఓ ప్రకటక విడుదల చేశారు. ఒకప్పుడు పరిశ్రమలకు చిరునామాగా ఉన్నఆంధ్ర ప్రదేశ్ ను డ్రగ్స్ కు కేంద్రం గా వైసీపీ ప్రభుత్వం మార్చినట్లు తెలిపారు. జగన్ పాలనలో డ్రగ్స్ దిగుమతికి నంబర్ 1 స్థానం లో నిలబడిం దన్నారు. విశాఖలో వేల కోట్లు విలువ చేసే కంటైనర్ లలో మత్తు పదార్థాలు లభ్యం అయ్యాయని తెలిపారు. 25 వేల కిలోల డ్రగ్స్ 50 వేల కోట్ల విలువ ఉంటుందని పేర్కొన్నారు. అంత విలువ చేసే కంటైనర్ ను ఆంధ్ర కి తీసుకురావడం సామాన్య విషయం కాదన్నారు. యువత భవితకు ఈ డ్రగ్స్, మత్తు పదార్థాలు అత్యంత ప్రమాదకరం అన్నారు. కల్తీ మద్యం , పనికి రాని బ్రాండ్ ల వల్ల, అక్రమ మద్యం వల్ల, ఆంధ్రప్రదేశ్ పరిస్థితిని ఏ దిశకు తీసుకెళ్తున్నారని ప్రశ్నించారు. విజయసాయి రెడ్డి, జగన్ కలిసి ఇలాంటి అరాచక పనులు చేయడం సబబా? అన్నారు. ముఖ్యమంత్రికి, విజయ సాయి రెడ్డి కి, కూనం పూర్ణ చంద్ర రావు లకి , బ్రెజిల్ కి వీటన్నింటికీ, వీరికి, ఉన్న సంబంధ బాంధవ్యాలు ఏమిటి? అని శబరి ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్ కి, ముఖ్యమంత్రికి సంబంధాలు లేవా? అన్నారు. ఈ నెల 16 న ఈ తంతు జరిగితే 20 వరకు గోప్యం గా ఎందుకు ఉంచవలసి వచ్చిందన్నారు. ఈ వ్యవహారం అంతా చేసి చంద్ర బాబు పై, లోకేష్ పై, చంద్రబాబుకి సపోర్ట్ చేసే పార్టీ నేతలపై బురద చల్లడం సిగ్గుచేటన్నారు. ఈ కుట్ర లో భాగస్వాములు బయటకు వస్తారన్నారు. డ్రగ్ రాకెట్ లో ఈ ప్రభుత్వ ప్రమేయం బయట పెడతాం అన్నారు.రాబోయే ఎన్నికల్లో రాష్ట్రం లో అల్లర్లు సృష్టించడానికే ఇంత భారీ స్థాయిలో కుట్ర జరిపారన్నారు. ముఖ్యమంత్రి ప్రమేయం లేకుండా ఇవి జరుగుతాయా? అన్నారు. భారత దేశ చరిత్ర లో మొట్ట మొదటి సారిగా ఇంత పెద్ద ఎత్తున డ్రగ్స్ సరఫరా జరిగిందన్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటి వాటితో యువత ను నిర్వీర్యం చేయడంలో వైసీపీ నాయకుల హస్తం లేదా అని శబరి ప్రశ్నించారు. విశాఖను రాజధానిని చేస్తాను అని నమ్మబలికిన జగన్ రెడ్డి... డ్రగ్స్ కి కేంద్రం గా మార్చారన్నారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపి, ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

# జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు రాష్ట్ర జట్టు



**కర్నూలు, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈనెల 24 నుంచి 29వ తేదీ వరకు మధ్యప్రదేశ్ లోని విభుష లో జరిగే జాతీయ స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టును ప్రకటించారు. ఇదివరకు పశ్చిమగోదావరి జిల్లా నారాయణపురం లో జరిగిన 45వ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఫలితంగా రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసినట్లు ఏపీ.హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి సి .శ్రీనివాసులు తెలిపారు తెలిపారు.

# సికింద్రాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పద్మారావు

**హైదరాబాద్, మార్చి23(పీపుల్స్ మోటివేషన్) :**

సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నేత పద్మారావు గౌడ్‌ను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఆయన పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయం మేరకు సికింద్రాబాద్ అభ్యర్థిగా పద్మారావు పేరును ఖరారు చేశారు. ఇప్పటి వరకు 14 స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. భువనగిరి, నల్గొండ, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలకు ఇంకా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్నది. మొన్నటి ఎన్నికల్లో పద్మారావు గౌడ్ ఎమ్మెల్యేగా గెలిచారు. గతంలో డిప్యూటి స్పీకర్‌గా కూడ ఆపనిచేశారు. వివాద రహితుడిగా పేరుంది. తలసాని కుటుంబం నుంచి ఎవరు కూడా ముందుకు రాకపోవడంతో పద్మారావును ఎంపిక చేయాల్సి వచ్చింది.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# అమరవీరులను స్మరించుకుందాం

- సిపిఐ (యం యల్ )లిబరేషన్ పార్టీ



**నంద్యాల, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసి చిన్న వయసు లోనే ఉరికొయ్యలను ముద్దాడిన మహనీయులైన భగత్ సింగ్ సుకుదేవ్ రాజ్ గురు 93వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు నంద్యాల పట్టణంలోని సిపిఐ (యం యల్ )పార్టీ ఆధువరయ్యంలో ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఆ పార్టీ నాయకుడు గాలి రవిరాజ్ మాట్లాడుతు దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగనిపోరాటం చేసి నునూగూ మీసాల వయసు లోనే ఉరికొయ్యలను ముద్దాడి భారతమాతకు దాస్య విముక్తి కలిగించే పోరాటం లో తెల్లవాడి గుండెలను చీల్చి చెందాడిన వీర యోధులని అలాంటి వారిని ఇప్పుడున్న యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో రమేష్ బాబు శివ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ 93వ వర్ధంతి




**నంద్యాల, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ 93 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సూర్య ప్రతాప్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఒక యువ విప్లవ స్వతంత్ర సమరయోధుడు అని అతను భారతదేశాన్ని స్వతంత్ర దేశంగా మార్చడానికి తన జీవితాన్ని అంకితం చేశాడని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు మహానంది, వినోద్, దినేష్, సోమన్న, ధనుంజయ, ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ రాజగురు సుగుదేవ్ ల 93వ వర్ధంతి




**డోన్, మార్చి23 (పీపుల్స్ మోటివేషన్):-**

పట్టణంలోని స్థానిక సిఐటియూ కార్యాలయం నందు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కి హరి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లసామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి 1931 మార్చి 23వ తేదీ ఉరి తీయబడ్డారు. నేటి యువతకు వారు ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు ఆనాడు భారతదేశన్ని బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి విముక్తి చేయడానికి వారు చేసిన కృషి చాలా విలువ అయిందని తెలిపారు. ఆరోజు ఉన్న విద్యార్థులు యువకులను స్వాతంత్ర పోరాటంలో పాల్గొనే లాగా చేయడానికి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించడానికి భగత్ సింగ్ వారి బృందమే ముఖ్యమైన పాత్ర పోషించిందని తెలిపారు. నేడు వారి స్ఫూర్తితో మతోన్మాదులను తరిమి కొట్టడానికి లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి విద్యార్థి యువజన కార్మిక ఇతర ప్రజా సంఘాలన్నీ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ స్ఫూర్తినీ ఈరోజు ఉన్న యువతి యువకులందరిలో నింపాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని అలాంటి మహనీయుడు విగ్రహం డోన్ పట్టణం లో ఏర్పాటు చెయ్యాలి అన్నారు .ఈ కార్యక్రమంలో మహేష్ మోహన్ రామలింగడు పాల్గొన్నారు.

# దోపిడీ లేని సమాజానికి పోరాడుదాం

- మతోన్మాద వ్యతిరేక పోరాటమే భగత్ సింగ్ కు నిజమైన నివాళి
- భగత్ సింగ్ 93వ వర్ధంతి సభ
- పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్

**కర్నూలు, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

భగత్ సింగ్, రాజుగుర్, సుఖదేవుల స్ఫూర్తితో దోపిడీ లేని సమాజానికి పోరాడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ పిలుపునిచ్చారు. కర్నూల్ పట్టణంలో పీ డీ ఎస్ యూ రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు భగత్ సింగ్ 93వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది.భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సభకు నగర అధ్యక్షులు దామోదర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు రమణ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల భారత విప్లవానికి పునాది వేశారు. నవ యువకుడు, ఊరుకోలేత్తే ఉత్తేజుడు ఢిల్లీ పూర్వ వీధుల్లో ఎర్ర కాగితాలను వెదజల్లి, బ్రిటిష్ పార్లమెంటులో పొగ బాంబులు విసిరిన ధైర్యశాలని కొనియాడారు. సమ సమాజ స్థాపకుడు షాహిద్ భగత్ సింగ్ సరిగ్గా ఇదే రోజు 1931 రాత్రి 7 గంటలకు బ్రిటిష్ ప్రభుత్వం ముగ్గురు విప్లవ వీరులను ఉరితీసిందని అన్నారు. భారతదేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కుల, మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా జాతీయోద్యమ వీరులైన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత పోరాడి, కుల మతోన్మాద నుండి దేశాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. నాడు భారతదేశాన్ని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరిట దోచుకుంటే ,నేడు భారత పాలకులైన బిజెపి ప్రభుత్వ సహకారంతో ఆదాని, అంబానీ ,టాటా ,బిర్లా లాంటి అనేక బహుళ జాతి కంపెనీలు దేశ ఆర్థిక వ్యవస్థను దోచుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల మోడీ పాలనలో భారత రాజ్యాంగ లక్ష్యాలు, పౌరుల ప్రజాస్వామిక హక్కులు,ప్రభుత్వ రంగ సంస్థలు, దేశ లౌకిక వ్యవస్థ పెను ప్రమాదంలో పడ్డాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వంలా కలిసిమెలిసి జీవిస్తున్న దేశ పౌరుల మధ్య ఎన్ ఆర్ సి, ఎన్ పి పి లాంటి చట్టాలను తీసుకువచ్చి దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. భావి భారత పౌరులైన విద్యార్థుల మెదళ్లలో కుల,మత విష బీజాలు నాటేందుకు, విద్యారంగాన్ని పూర్తిగా కాసాయికరణ చేయడానికి నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకువచ్చారని అన్నారు. దేశంలోని విద్యార్థి, యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో, విశ్వవిద్యాలయాల్లో నాణ్యత ప్రమాణాలు పెంపొందించి, పరిశోధనలకు కావలసిన మౌలిక వసతులు కల్పించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలను తొత్తులుగా మారిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్, కృష్ణ, మురళి, మోహన్, బాబు, విష్ణు, మనోజ్, వరుణ్, సందేశ్ మొదలైన వారు పాల్గొన్నారు.




# ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి



- మార్చి 28 నుంచి ఆన్లైన్ లో దరఖాస్తుల స్వీకరణ..

**రుద్రవరం, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని ఈ నెల మార్చి 28వ తేదీన దరఖాస్తులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశం కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మార్చి 28 నుంచి అప్లికేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుందని దరఖాస్తులకు చివరి తేదీ మే 22 అని తెలిపారు. ఆదర్శ పాఠశాల కళాశాల యందు ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌లు ఉన్నాయని ఇంటర్ అమ్మాయిలకి హాస్టల్ వసతి ఉందన్నారు. తమ కళాశాలలో గతంలో 935,934,927 మార్కులు విద్యార్థులు సాధించారని తెలిపారు. పదవ తరగతిలో పాసైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. అప్లికేషన్ ఫీజు - ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ. 200 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.150 చెల్లించాల్సి ఉంటుందన్నారు. వివరాల కొరకు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు 984921 5838 సంప్రదించగలరని తెలిపారు.

## ఉపాధ్యాయుడు ఆత్మహత్య...కనబడుట లేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదు.!



**ప్రొద్దుటూరు, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రొద్దుటూరు పట్టణంలోని ఓ లాడ్జిలో కర్నూలు జిల్లా కు చెందిన ఉపాధ్యాయుడు ఆత్మహత్య...కర్నూలు పట్టణం లో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు రాజశేఖర్ శర్మ కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం లోని ఓ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు...గత కొద్ది రోజుల క్రితం ఎంఈఓ ఉపాధ్యాయుని సస్పెండ్ చేయడంతో మనస్థాపానికి గురైన ఉపాధ్యాయుడు రెండు రోజుల క్రితం ప్రొద్దుటూరుకు వచ్చారు... ప్రొద్దుటూరు పట్టణంలో ఓ లాడ్జిలో గదిని అద్దెకు తీసుకొని చేతికి ఉన్న నరాలను కోసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది...కర్నూలు జిల్లాలో ఉపాధ్యాయుడు రాజశేఖర్ శర్మ కనిపించట్లేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సమాచారం...పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అలాగే ఈ లాడ్జీ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నట్లు సమాచారం.

## భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాం

- భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి






**దేవనకొండ, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

స్వాతంత్ర సమర యోధులు, విప్లవ యువ కిశోరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని ముందుగా శని వారం నాడు స్థానిక సీపీఐ కార్యాలయం నందు ఏఐ ఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ - డివై ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముం దుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నుండి భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల చిత్రపటాలతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్లో బహిరంగ సభను ఏఐటి యుసి జిల్లా నాయకులు ఎం నరసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే మద్దిలేటి శెట్టి ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే తిమ్మయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ లు మాట్లాడుతూ... భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు, అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు, నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు,మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు, యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతోందని అన్నారు, దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థులను, యువకులను చైతన్య పరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం పట్టణ కార్యదర్శులు వి రాజశేఖర్ యూసుఫ్ భాష ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై కండప్ప, రైతు సంఘం మండల కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కృష్ణ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రవి అధ్యక్షులు రామంజి ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మధుబాబు సురేంద్ర భాస్కరు డివైఎఫ్ఐ మండలగా కార్యదర్శి శ్రీనివాసులు ఏ ఐ టి యు సి మండల నాయకులు వీరస్వామి బడే సాహెబ్ విద్యార్థి యువజన కార్మిక రైతు సంఘాల నాయకులు అశోక్ బండ్లయ్య సుల్తాన్ మహమ్మద్ కోదండ నాగరాజు బలరాం రాజు నాగేంద్ర రామంజి రాజశేఖర్ మళ్ళీ... తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । మార్చి । 24 । 2024



# మల్కాజ్ గిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న మల్లికార్జున






**హైదరాబాద్, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

తెలంగాణ రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న టిర్ యస్ పార్టీకి రాజీనామా చేసి కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తన పదవిని సైతం తృణప్రాయంగా వదులుకొని, తను నమ్మిన సిద్ధాంతం కోసం, నమ్మిన కార్యకర్తల కోసం బిజెపి పార్టీలోకి చేరి హుజరాబాద్ ఉపఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన విషయం అందరికి తెలిసిందే. అలాగే గత ఫిబ్రవరి నెలలో జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కేసిఆర్ కు పోటీగా గజ్వేల్ మరియు హుజురాబాద్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, ఈటెల రాజేందర్ పోరాట పటిమను మెచ్చుకొని బిజెపి పెద్దలు మరలా మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థిగా ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అతిరథ మహారథులు అందరూ ఈటెల రాజేందర్ పుట్టిన రోజు వేడుకలకు హజరవ్వడం జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో అతి తక్కువ సమయంలో పేరు తెచ్చుకున్న పూర్వ సివిల్స్ విద్యార్థి, బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున పుట్టిన రోజు వేడుకలకు హాజరై పూల బోకే ఇవ్వడంతో పాటు, శాలువాతో ఈటెల రాజేందర్ ను సత్కరించడం జరిగింది. బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మాట్లాడుతూ మల్కాజ్ గిరి బిజెపి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్ పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలపడంతో పాటు, మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థిగా గెలిపించడమే లక్ష్యంగా సోషల్ మీడియా వేదికగా ఆయన్ను బలపరుస్తాం అని తెలిపారు. ఈటెల రాజేందర్ చేతుల మీదుగా సోషల్ మీడియా వెబ్ సైట్లు, వాట్స్ అప్ అప్, క్యూర్ కోడ్ వెబ్ సైట్లు ప్రారంభించినందుకు నాకు దక్కిన అరుదైన అవకాశంగా, గౌరవంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు. తెలంగాణ బిజెపి ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం సోషల్ నెట్వర్కింగ్ వెబ్సైట్ సైట్లలో యువతి యువకులను, కార్యకర్తల్ని భాగస్వామ్యుల్ని చేస్తూ కేంద్రపర్యాటక మంత్రి వర్యులు కిషన్ రెడ్డి అన్న,బండి సంజయ్, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, డీకే అరుణ, ధర్మపురి అరవింద్ మరియు ఇతర బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో తెలిపారు. నన్ను నమ్మి నాకు ఈ అవకాశంతో పాటు, బిజెపి ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని నన్ను భాగస్వామ్యం చేసిన తెలంగాణ బిజెపి పెద్దలు, అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు ,అభిమానులు అందరికీ ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టణ ప్రధాన కార్యదర్శిగా సందీప్

**నర్సంపేట, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**



నర్సంపేట పట్టణంలో పార్టీని విస్తృతపరిచేందుకు జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ ఆదేశానుసారం పట్టణ పార్టీ అధ్యక్షులు శీలం రాంబాబు ఆధ్వర్యంలో పట్టణ ఇంచార్జ్ గుడిపూడి రాధాకృష్ణ సమక్షంలో పట్టణ కమిటీలు ఎన్నిక చేసారు. భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గా గూడూరు సందీప్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు పట్టణ ఇంచార్జ్ గుడిపూడి రాధాకృష్ణ మాట్లాడుతూ... మాపై నమ్మకంతో పట్టణ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, మరియు అసెంబ్లీ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహా రాములు కి జిల్లా ఉపాధ్యక్షులు కంబంపాటి ప్రతాప్ కి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ రేసు శ్రీనివాస్ కి,పార్లమెంట్ కో – కన్వీనర్ కట్ల రాంచంద్రారెడ్డి కి ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ తెలియజేశారు.

# విలేకరుల డిమాండ్లను పరిష్కరించాలి

- టీ.యు.డబ్ల్యూజె (ఐజే.యు)
- వనపర్తి రాజీవ్ చౌక లో ధర్నా
- సానుకూలంగా స్పందించిన రాజకీయ పార్టీలు





**పెబ్బేరు, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

టీ యూడబ్ల్యూజే, (ఐ జె యు )ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆదేశాల మేరకు, శనివారం వనపర్తి జిల్లా అధ్యక్షతన జరిగేడిమాండ్స్ డే గా పాటించాలని, పెబ్బేరు మండలం నుంచి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్ ఆధ్వర్యంలో విలేకరులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ విలేకరులకు ఇండ్లు లేని వాళ్ళు ఆర్థికంగా వారికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు సహకారాలు అందించాలని ఆయన కోరారు .వనపర్తి రాజీవ్ గాంధీ చౌరస్తాలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల నుంచి విలేకరులు ధర్నాలో పాల్గొనడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మధు గౌడ్, ప్రధాన కార్యదర్శి మాధవరావులు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న, భద్రత రక్షణ స్వేచ్ఛ కోసం వెంటనే ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు వర్కింగ్ జర్నలిస్టులు, (మీడియా పత్రిక సంస్థల కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగుల) కోసం వెజ్ బోర్డును ఏర్పాటు చేయాలి సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని, మా డిమాండ్లకు వివిధ రాజకీయ పార్టీలు మద్దతు తెలిపి రానున్న పార్లమెంటు ఎన్నికలో ప్రవేశపెట్టనున్న ఎజెండా లో జర్నలిస్టు లా పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు మరియు రాజీవ్ గాంధీ చౌరస్తాలో వనపర్తిఎమ్మెల్యే తూడిమెగారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్ల పట్టాలు రానివారికి వారి యొక్క విలేకరుల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేల, నా వంతు వనపర్తి జిల్లా విలేకరులకు అందరికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నా వంతు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు .అలాగే బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నారాయణ, వినతి పత్రం అంద చేశారు. బిజెపి రాష్ట్ర కాన్సర్ సభ్యులు అయ్యవారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ అదేవిధంగా కేంద్ర సమాచార ప్రసార శాఖకు వినతి పత్రం,సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని విలేకరులు పౌర్ణ రెడ్డి, ఉషన్న శ్రీనివాసరావు ప్రశాంత్ భాస్కర్ బాలవర్ధన్ తేజ వర్ధన్ మోహన్ ఆంజనేయులు వహీద్ పరుశరాముడు కిరణ్ కుమార్ గౌడ్ రామకృష్ణ,యాదయ్య రవి రాములు శ్రీనివాస్ గౌడ్ విజయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

- క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు



**పెబ్బేరు, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో, శనివారంప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఆవరణంలో ఈ రోజు పట్టణ ప్రజలు మరియు గ్రామ ప్రజలకు, ఆరోగ్య సిబ్బందికి క్షయ వ్యాధిపై అవగాహన ఇస్తున్న, ఎం.ఎల్.హెచ్.పి, డాక్టర్,చంద్రశేఖర్ సార్ వారు మాట్లాడుతూ 2025 సంవత్సరాని కల్ల టీబీ వ్యాధిని సంపూర్ణంగ అంతం చేయాలని దీనికి ప్రతి ఒక్కరు బాధ్యతతో సహకరించి టీబీ ని అంతం చేయాలని రెండు వారాలకు మించి దగ్గు జ్వరం రాత్రిపూట చెమటలు పట్టడం స్వల్ప కాలంలో బరువు తగ్గడం, ఈ లక్షణాలు ఎవరికైనా ఉన్నచో వైద్యుడి సూచన మేరకు పరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు మందులు వాడినట్లయితే ఈ వ్యాధి పూర్తిగా నయమవు తుంది, నిక్షయ్ పోషణ్ అభియాన్ క్రింద మందులు వాడినన్ని రోజులు పోషక ఆహారం కొరకు నెలకు 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ చంద్ర శేఖర్ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ స్వరూప రాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య,డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, స్టాఫ్ నర్స్ విజయ లక్ష్మి, ఫార్మాసిస్టు కుమారి, 102 కురుమన్న ,ఆశ కార్యకర్త లు చెన్నమ్మ, గోవిందమ్మ, సరళ, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# దొంగలు ఉంటారు జాగ్రత్త

**శ్రీరంగాపూర్/ వనపర్తి, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్) :-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి రథోత్సవ కార్యక్రమానికి విచ్చేయు భక్తులకు మనవి ఏమనగా తేరు లాగే సమయంలో పబ్లిక్ ఎక్కువగా ఉండటం వల్ల జేబుదొంగలు భక్తుల యొక్క జేబులో ఉన్నటువంటి డబ్బు సెల్ ఫోన్లు ,ఇతర విలువైన వస్తువులను తస్కరించే అవకాశం ఉన్నందున వాటిని తీసుకురాకపోవటమే ఉత్తమంగా భావించగలరు. ఒకవేళ తప్పనిసరి అయినట్లయితే వాటి ఎడల జాగ్రత్త వహిస్తూ ఎవరు వస్తువులకు వారే బాధ్యత వహించగలరు. ముఖ్యంగా మహిళలు బంగారు మరియు వెండి ఆభరణాలు ధరించి రాకుండా ఉంటే మంచిది. తప్పనిసరి అయినట్లయితే అట్టే ఆభరణాలను కనపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా పోలీసు వారి విజ్ఞప్తి. గతంలో తేరు లాగే సందర్భంలో జేబు దొంగలు తమ చేతితో వాటాన్ని ప్రదర్శించినందువల్ల ముందస్తుగా భక్తులను అలర్ట్ చేయడం జరుగుతుంది.

# నాగసానిపల్లి అంగన్వాడీలో పోషణ పక్వాడ సంబరాలు






**శ్రీరంగాపూర్ /వనపర్తి, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్) :-**

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో ఈరోజు అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస పక్ష వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీబాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గర్భిణీ బాలింత ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, తీసుకుంటేనే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్య చెకప్ లు చేసుకోవాలి రక్తహీనత లేకుండా చూసుకోవాలని వారు తెలిపారు. ఆరు నెలల తర్వాత అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం తో అదనపు ఆహారం ప్రారంభించాలని, ఆహారంతో పాటు తల్లిపాలు రెండు సంవత్సరాలు వరకు కొనసాగించాలని తల్లులకు అవగాహన కల్పించారు. దివ్యాంగులకు ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో తెలిపారు. అలాగే చిన్న పిల్లలకు అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం, చేయించారు. ఈ కార్యక్రమంలో సి జి పి ఓ లక్ష్మమ్మ, సూపర్వైజర్లు భాలీశ్వరి, లక్ష్మీనారాయణమ్మ, లక్ష్మీదేవి, షాహిన్, ఆసియా, అంగన్వాడీ టీచర్లు శశికళ ,నాగమణి, సరళ, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశావర్కర్ భారతి, గర్భిణీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# అధ్యాపకుడి వృత్తి నుంచి..
# ఎంపీ అభ్యర్థిగా..





**టిడిపిలో సామాన్య కార్యకర్త నుంచి ఎంపీ అభ్యర్థిగా...**
**కర్నూలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిగా పంచలింగాల నాగరాజు**

**కర్నూలు, మార్చి 23 (పీపుల్స్ మోటివేషన్):-**

2024 సార్వత్రిక ఎన్నికల మహా సంగ్రామంలో గెలుపే లక్ష్యంగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 13 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. రాజకీయ సమీకరణాలు సర్వేల ఆధారంగా కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామానికి చెందిన టిడిపి బీసీ సాధికార రాష్ట్ర సమితి సభ్యుడు, ఎంపీటీసీ బస్తిపాడు నాగరాజు (అలియాస్ పంచలింగాల నాగరాజు) పేరును అధికారికంగా అధిష్టానం ప్రకటించింది.

**అభ్యర్థి పేరు: బస్తిపాడు నాగరాజు (పంచలింగాల నాగరాజు)**

**చదువు & వృత్తి :**

ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ), బీఈడీ చేసి కొంత కాలం ఆదోని, ఎమ్మిగనూరులోని ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకుడిగా పనిచేశారు. తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారం లో దిగి రాణించారు.

**స్వగ్రామం & కుటుంబం..**

పంచలింగాల గ్రామం కర్నూలు రూరల్ మండలం. తల్లిదండ్రులు బస్తిపాడు మహానందమ్మ (లేట్), నాగభూషణం, భార్య జయసుధ (గృహిణి), కుమారుడు కార్తీక్, కూతురు రిషిత.

**రాజకీయ నేపథ్యం..**

ఆయన 2000 సంవత్సరం నుంచే టీడీపీలో సామాన్య కార్యకర్తగా ఉంటూ వచ్చారు. 2021 లో పంచలింగాల ఎంపీసీ సభ్యుడిగా పోటీ చేసి విజయం సాధించారు. ఇప్పుడు ఎంపీ అభ్యర్థిగా పోటీ. ఇతని మామ పి.శ్రీనివాసులు పత్తికొండ మార్కెట్ యార్డు చైర్మన్ గా పని చేశారు.

**పార్లమెంటు పరిధిలో బీసీలు గణనీయం...**

వచ్చే ఎన్నికల్లో బీసీలకు మరింత న్యాయం జరిగేలా చూస్తామని టిడిపి అధినేత హామీ ఇచ్చారు కర్నూలు ఉమ్మడి జిల్లాలో దాదాపుగా ఆరు లక్షలకు పైగా కురుబ/కురువ సామాజిక వర్గీయులు ఉన్నారు. అందులో దాదాపు నాలుగు లక్షల మంది కర్నూలు పార్లమెంటు పరిధిలోనే ఉన్నారు. గత 40 సంవత్సరాలలో ఉమ్మడి జిల్లాలో కురువ సామాజిక వర్గీయులు ఏ పార్టీకి టికెట్ ఇచ్చిన దాఖలాలు లేవు ఈ క్రమంలో ఈసారి తమకు ఎంపీ టికెట్ కేటాయించాలని కురుబ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. వారి సూచనలను పరిగణలోకి తీసుకొని కర్నూలు పార్లమెంటు ఎంపీ టికెట్ టిడిపి అధిష్టానం ప్రకటించింది. ఎన్నో రాజకీయ సమీకరణాలు సర్వేల ఆధారంగా విస్తృతంగా చర్చించి చివరికి బస్తిపాడు నాగరాజు (అలియాస్ పంచలింగాల నాగరాజు)కి ఇవ్వాలని నిర్ణయించింది. ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, కోడుమూరు, మంత్రాలయం నియోజకవర్గంలో బీసీలు అధికంగా ఉన్నారు. పత్తికొండ, మంత్రాలయం నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే.

పంచలింగాల నాగరాజు మాట్లాడుతూ...నాపై ఎంతో నమ్మకం విశ్వాసం ఉంచి కర్నూలు ఎంపీ గా అవకాశం ఇచ్చిన టిడిపి అధినేత చంద్రబాబుకు నాయుడు కి కర్నూల్ పార్లమెంటు స్థానం గెలిచి బహుమతిగా ఇస్తామని. 40 ఏళ్ల తర్వాత కురుబ/ కురువ సామాజిక వర్గం చట్టసభలకు పంపాలనే లక్ష్యంతో ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే అభ్యర్థులను, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలను కలుపుకొని విజయం సాధించేందుకు కృషి చేసి అది నేతకు కానుక ఇస్తామని. అందరూ నన్ను ఆశీర్వదించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.





## విరాళాలు లేకుండా పార్టీలను నడపడం కష్టం

- ఎన్నికల బాండ్లపై గడ్కరీ సంచలన వ్యాఖ్యలు

**గాంధీనగర్, మార్చి23(పీపుల్స్ మోటివేషన్) :**

లోక్‌సభ ఎన్నికల వేళ దేశవ్యాప్తంగా ఎన్నికల బాండ్లపై తీవ్రస్థాయిలో చర్చ జరుగుతోంది. ఈ విషయంలో అన్ని పార్టీల కంటే ఎక్కువగా లాభపడింది ఒక్క బీజేపీయేనంటూ విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఈ అంశాన్ని ఎదుర్కొనడానికి అధికార బీజేపీ నానాకష్టాలు పడుతోంది. ఎందుకంటే మోదీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొచ్చిన చట్టం కావడంతో అందరూ వేలు పెట్టి ఆ పార్టీనే చూపిస్తున్నారు. విరాళాలు లేకుండా రాజకీయ పార్టీలను నడపడం కష్టమని సంచలన వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ. మంచి ఉద్దేశంతో కేంద్రం ఎన్నికల బాండ్ల స్కీమ్‌ను తీసుకొచ్చిందన్నారు. ఆర్థిక వనరులు లేకుండా ఏ పార్టీ మనుగడ సాధించలేదన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని, నిధుల్లేకుండా పార్టీలు ఎన్నికల్లో ఎలా పోరాడుతాయని ప్రశ్నించారు. పారదర్శకత ఉండాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం బాండ్ల పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. లోపాలను సరిదిద్దాలని పార్టీలను న్యాయస్థానం కోరితే బాగుండేదని మనసులోని మాట బయటపెట్టారు. అలాంటి ఆదేశాలొస్తే పార్టీలన్నీ కూర్చుని దీనిపై చర్చించుకోవాలన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి గడ్కరీ ఈ అంశంపై మాట్లాడారు. అరుణ్‌జైట్లీ ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు ఈ స్కీమ్ గురించి జరిగిన చర్చల్లో తాను ఉన్నానని గుర్తు చేశారు. కొన్నిదేశాల్లో అయితే రాజకీయ పార్టీలకు ప్రభుత్వాలే నేరుగా నిధులు సమకూరుస్తాయని, మన దగ్గర అలాంటి వ్యవస్థ లేదన్నారు. అందుకే కేంద్రం ఈ స్కీమ్‌ని తీసుకొచ్చిందన్నారు. దీనివెనుక అసలు ఉద్దేశం పార్టీలు నేరుగా నిధులు పొందేందుకేనని వెల్లడించారు. అధికారంలో ఉన్న పార్టీ మారితే సమస్యలు తలెత్తుతాయన్న కారణంతోనే దాతల పేర్లు బయట పెట్టలేదన్నారు. అంతకుముందు ఇదే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా మాట్లాడారు. బీజేపీ కంటే విపక్షాలకే ఎక్కువ నిధులు వచ్చాయని కౌంటర్ ఎటాక్ ఇచ్చారు. మొత్తం బాండ్ల ద్వారా వచ్చిన నిధుల్లో బీజేపీకి కేవలం ఆరువేల కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయని, మిగతా 14వేల కోట్ల రూపాయలు ఎక్కడకు వెళ్లాయని ప్రశ్నించారు. అవి విపక్షాలకు వెళ్లిన మాట వాస్తవం కాదా అంటూ ఎదురు ప్రశ్నవేశారు. పనిలోపనిగా కాంగ్రెస్‌పైనా విమర్శలు గుప్పించిన విషయం తెల్సిందే. ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్‌ని రద్దు చేస్తూ గతనెల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. న్యాయస్థానం ఆదేశాల ప్రకారం బాండ్ల వివరాలను సీఈసీకి ఎస్‌బీఐ సమర్పించింది. పార్టీలకు నేతలు ఇచ్చిన వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం పబ్లిక్ డొమెన్లలో పెట్టింది.


## ఉగ్రవాదులను ఉపేక్షించేది లేదు

**పాక్‌పై విదేశాంగ మంత్రి జైశంకర్ మండిపాటు**

**న్యూఢిల్లీ, మార్చి23(పీపుల్స్ మోటివేషన్) :**

పాకిస్థాన్ ఒక పరిశ్రమగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, ఉగ్రవాద సమస్యను విస్మరించడానికి భారత్ ఏమాత్రం అనుకూలంగా లేదని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ శనివారం అన్నారు. సింగపూర్‌లో మూడు రోజుల పర్యటనకు వెళ్లిన జైశంకర్ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఏషియన్ స్టడీస్ (ఐఎస్ఏఎస్)లో తన పుస్తకం 'వై ఇండియా మేటర్స్'పై జరిగిన లెక్చర్ సెషన్ తర్వాత జరిగిన ప్రశ్నోత్తరాల సెషన్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో భారత్ సంబంధాలపై అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. ప్రతి దేశం సుస్థిరమైన పొరుగు దేశాన్ని కోరుకుంటుందని.. గత్యంతరం లేక కనీసం ఎలాంటి గొడవలకు దిగని దేశమైన ఉండాలి. దురదృష్టవశాత్తూ ఇది భారతదేశం విషయంలో అలా లేదన్నారు. విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ.. "ఒక పరిశ్రమ స్థాయిలో పాక్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. అయితే ప్రస్తుతం ఉగ్రవాదాన్ని ఉపేక్షించే పరిస్థితిలో భారత్ లేదు. ఈ సమస్యకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. దానినుంచి తప్పించుకోవడం వల్ల ఏ ప్రయోజనం లేకపోగా.. తిరిగి ఇబ్బందులు ఎదురవుతాయి. ప్రతి దేశమూ ఒక సుస్థిరమైన పొరుగు దేశాన్ని కోరుకుంటుంది. అదీ కాకపోతే, కనీసం ఎలాంటి గొడవలకు దిగని దేశమైనా ఉండాలని ఆశిస్తుంది. పాక్‌తో సంబంధాలు మెరుగుపర్చుకునేందుకు ఉగ్రవాదాన్ని చూసీచూడనట్టు వదిలేయలేం" అని జైశంకర్ అన్నారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని.. ఉగ్రవాదులను ఉపేక్షించేది లేదని భారత్ వైఖరిని జైశంకర్ చెప్పుకొచ్చారు. అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా పదే పదే చేస్తున్న వాదనలు అసంబద్ధం అని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కొట్టిపారేశారు. ఈ సరిహద్దు రాష్ట్రం భారతదేశంలో సహజ భాగమని ఆయన అన్నారు. అరుణాచల్‌పై చైనా తరచుగా చేస్తున్న వాదనలు, ఆ రాష్ట్రానికి భారత రాజకీయ నాయకులు సందర్శనలు చేయడంపై చైనా వ్యతిరేకతపై బహుశా తన మొదటి బహిరంగ వ్యాఖ్యలో జైశంకర్.. ఇది కొత్త విషయం కాదని అన్నారు. చైనా-భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు సైనిక బలగాలను తరలించేందుకు ఉపయోగపడే సేలా సొరంగ మార్గాన్ని ప్రధాని మోడీ ఇటీవల ప్రారంభించగా.. అది తమ భూభాగమని చైనా నోరు పారేసుకుంది. ఈ వ్యవహారం జైశంకర్ మాట్లాడుతూ.. ఆ వాదన హాస్యాస్పదమని అరుణాచల్ ప్రదేశ్ దేశంలో సహజ భూభాగమని తేల్చి చెప్పారు.

# కార్తీక మాసంలో శ్రీశైలం సామూహిక గర్భాలయ అభిషేకాల నిలుపుదల..



ఇల కైలాసం శ్రీశైలంలో ఈనెల 14 నుండి డిసెంబరు 12 వరకు కార్తీక మాసోత్సవాలు జరగనున్నాయి అయితే కార్తీకమాస పర్వదినాలు, సెలవు రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రాన్ని సందర్శించే అవకాశం ఉంటుందని ముందస్తు ఆలోచనతో దేవస్థానం ఈవో డి.పెద్దిరాజు కీలక నిర్ణయం తీసుకున్నారు.శ్రీశైలం మల్లన్న దర్శనార్థం క్షేత్రానికి వచ్చే భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు వీలుగా కార్తీక మాస మంతా గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు, వృద్ధ మల్లికార్జునస్వామి ఆర్జిత అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. అదే విధంగా కార్తీకమాసంలో రద్దీ రోజుల్లో శ్రీ స్వామి వారి స్పర్శదర్శనం కూడా పూర్తిగా నిలుపుదల చేశామని కార్తీక మాస మంతా సామూహిక, గర్భాలయా అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేసామని చెప్పారు. అలానే కార్తీక శని, ఆది, సోమ, కార్తీక పౌర్ణమి, ఏకాదశి రోజులలో స్పర్శ దర్శనాలు కూడా రద్దు చేసామన్నారు. శని, ఆది, సోమవారం అలానే రద్దీ రోజులలో భక్తులందరికి శ్రీ స్వామి వారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తామన్నారు. అలానే కార్తీకమాసం సాధారణ రోజులలో స్పర్శ దర్శనానికి 4 విడతలుగా పరిమిత సంఖ్యలో భక్తులను అనుమతించేందుకు నిర్ణయించామని టికెట్స్ ఆన్లైన్ లో అందుబాటులో ఉంచామని దేవస్థానం ఈవో పెద్దిరాజు నిర్ణయించారు. శ్రీశైలం వచ్చే భక్తులకు కార్తీకమాసంలో ఎలాంటి ఆ సౌకర్యాలు లేకుండా అన్ని అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కార్తీక దీపారాధన భక్తులకు ఆలయ ఉత్తర మాడ వీధిలో భక్తులు దీపాలు వెలిగించుకోవాలని తెలిపారు.


# సాక్స్ లేకుండా బూట్లు వేసుకోకూడదా..?



ఈ రోజుల్లో చిన్న పిల్లల దగ్గరి నుండి పెద్దవారి వరకు అందరూ బూట్లు ధరిస్తున్నారు. అందరూ మామూలుగా సాక్స్ వేసుకొని తరువాత షూస్ వేసుకుంటారు.అయితే ఈ మధ్యకాలంలో ఫ్యాషన్ అని ఎవరో ఒకరు ఏదో ఒకటి మొదలు పెడితే అది మంచిదా కాదా అని కాకుండా అందరూ దానినే ఫాలో అవుతున్నారు. ఇప్పుడు ఫ్యాషన్ గా ఎక్కువమంది సాక్స్ లేకుండా బూట్లు వేసుకుంటున్నారు కానీ ఇది మంచి పద్ధతి కాదు. దీని వలన మనకు కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి.మన పాదాలు సుమారు రోజుకు 300 %ఎత్రీ% చెమటను విడుదల చేస్తాయి. అయితే మనం సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వలన పాదం దగ్గర ఉన్న చెమట షూ లోనే ఉండిపోతుంది. దీని వలన మన పాదాలు తేమ పెరుగుతుంది. దీని వలన బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఏర్పడతాయి. అదే సున్నితమైన చర్మం ఉన్నవారికైతే అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తే రక్తప్రసరణను సంబంధించిన సమస్యలు కూడా వస్తాయి. అలాగే కాళ్ళ మీద దద్దుర్లు, దురదలు వచ్చే అవకాశం ఉంది.నడిచేటప్పుడు ఏదైనా దెబ్బ తగిలినా సాక్స్ లేకపోతే డైరెక్ట్ గా షూస్ నుంచి కాలికి ఎక్కువగా తగులుతుంది. నడిచేటప్పుడు సాక్స్ లలో ఇసుక, దుమ్ము, చిన్న చిన్న రాళ్లు పడటం సహజం. సాక్స్ లేకపోతే వీటి వలన కాళ్లకు ఇబ్బంది కలుగుతుంది . బూట్లు వేసుకునేటప్పుడు తప్పనిసరిగా సాక్స్ వేసుకోవాలి లేకపోతే పైన చెప్పిన సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. పిల్లలకు బూట్లు వేసేటప్పుడు కూడా తప్పనిసరిగా సాక్స్ వేయాలి. పిల్లలు టైట్ గా ఉన్నాయి అని వద్దు అని అన్నా, వాటిని లూజ్ చేసి వాళ్ళ ఆరోగ్య దృష్ట్యా తప్పనిసరిగా సాక్స్ వేయాలి.


# అయోధ్య రామాలయ ప్రతిష్ట వేళ మరో అపూర్వ ఘట్టం..

రాఘవుడు కొలువు దీరనున్న అయోధ్య రామాలయ ప్రతిష్ట సందర్భంగా మరో అపూర్వ ఘట్టం జరగబోతోంది. రాముని అక్షింతలు.. ప్రత్యేక పూజా కార్యక్రమాల తర్వాత దేశంలోని ప్రతి లోగిలికీ చేరబోతున్నాయి. విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాముడికి సమర్పించిన అక్షింతల్ని దేశవ్యాప్తంగా 5 లక్షల గ్రామాలకు పంపిణీ చెయ్యబోతోంది ట్రస్ట్. వీహెచ్‌పీ నేతృత్వంలో జరగబోతోంది ఈ కార్యక్రమం. హైందవ సమాజం కంటున్న సనాతన కల త్వరలోనే సాకారం కానుంది. అయోధ్యలో రామాలయం నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆదిపురుష్ రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి వేళయింది.. భవ్య ముహూర్తం 22 జనవరి 2024గా నిర్ణయించారు.24 మెట్లు ఎక్కితే రామ మందిర ప్రాంగణం, అద్భుతమైన సింహద్వారం, మూడు అంతస్తుల్లో రాఘవుడు కొలువుండే గర్భగుడి.. ఎదురుగా వీర భక్త హనుమాన్ సన్నిధి . సూర్యోదయం వేళ భానుడి తొలి కిరణాలు రామచంద్రుడికి పాదాలు తాకేలా ఏర్పాటు ఇలా అయోధ్యపురి కోసం సర్వం సిద్ధమైంది. ఇక జగదాభిరాముడి కొలువుదీరడమే తరువాయి. జనవరి 22న రామయ్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఈ వేడుకలో పాల్గొంటారు. దేశవ్యాప్తంగా పాతిక వేల మంది హిందూ సంఘాల నేతలకు, మరో పాతిక వేల మంది సన్యాసులకు, ఇంకో పదివేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానాలు వెళు తున్నాయి.




# మీ ఇంట్లో తులసి మొక్క ఉందా.. ఈ విషయాలు తెలుసుకోకపోతే అరిష్టమే.!

హింధూ సాంప్రాదాయం ప్రకారం ప్రతీ భారత స్త్రీలు ఇంట్లో తులసి మొక్కకు పూజలు చేస్తుంటారు. తులసి మొక్కను దేవతా స్వరూపంగా భావించి క్రమం తప్పకుండా దీపం వెలిగిస్తారు. అయితే.. తులసి మొక్క శ్రీ విష్ణువు, లక్ష్మీదేవి స్వరూపం అని పెద్దలు చెబుతారు. ఈ మొక్కకు పూజలు చేయడం వల్ల లక్ష్మీదేవి, విష్ణువు అనుగ్రహం పొందుతారని పూర్వీకుల నమ్మకం. తులసి మొక్కకు పూజలు చేసేటప్పుడు పుణ్యమే కాకుండా.. ఈ మొక్క విషయంలో తెలియక చేసిన కొన్ని తప్పుల కారణంగా అరిష్టం కూడా వస్తుందట. అందుకే తులసి మొక్క గురించి పూర్తిగా తెలుసుకోవాలి. కొన్ని కొన్ని సార్లు తులసి మొక్క ఎండిపోతుంది. కొంతమంది ఏం చేస్తారంటే.. ఎండిన మొక్కను తీసేసి వెంటనే కొత్త మొక్కను నాటుతారు. అయితే.. అలా చేయకూడదట. ఎండిన మొక్కను తీయడానికి కూడా ఓ మంచి సమయం చూసుకొని తీయాలని పూర్వీకులు చెబుతున్నారు. అయితే.. తులసి మొక్కను గురువారం నాటడం మంచిదని చెబుతున్నారు పండితులు. గురువారం శ్రీహరికి ప్రీతి పాత్రమైన రోజట. అందుకే గురువారం ఇంట్లో తులసి మొక్కని నాటితే విష్ణువు అనుగ్రహం లభిస్తుందట. ఇక మీ ఇంట్లో ఈశాన్యం, ఉత్తరం, తూర్పు దిశలలో తులసిని నాటవచ్చు. ఇక తులసి మొక్కని సోమ, బుధ, ఆది వారాల్లో అలాగే ఏకాదశి, సూర్య, చంద్ర గ్రహణాల రోజున అసలు నాటకూడదట. అంతే కాకుండా ఆ రోజుల్లో కనీసం తులసి మొక్కని ముట్టుకోకూడదని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆదివారం, బుధవారం తులసి మొక్కకి నీరు పోయకూడదు. అలాగే సూర్యాస్తమయం తర్వాత తులసి ఆకులను కోయకూడదు. అదే విధంగా ఎండిపోయిన తులసి మొక్కని ఇంట్లో ఉంచకూడదు. అది మీ జీవితంలో లేని సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి ఎండిపోయిన తులసి మొక్కని తీసేసి ప్రవహించే నీటిలో వేయాలని చెబుతున్నారు పూర్వీకులు. వీటితో పాటుగా.. తులసి మొక్క ఇంట్లో ఉండటం కారణంగా.. పూజలకు మాత్రమే కాకుండా సైంటిఫిక్‌గా కూడా ఇది ఎంతో మంచిదని రుజువైంది. దీని నుంచి వచ్చే గాలి, తులసి ఆకుల రసం మెడిషన్‌గా కూడా ఉపయోగపడుతోంది. కాబట్టి పూజల కోసం కాకపోయినా ఇంట్లో తులసి మొక్కను పెంచడం మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.




# మీతో తాత్కాలిక బంధం మాత్రమే ఉన్నారని చెప్పే సంకేతాలివే..!



రిలేషన్ షిప్ లో అవతల వ్యక్తి తమతో చేస్తున్న పనుల పట్ల వ్యవహరిస్తున్న తీరు పట్ల వారు మనతో చేస్తున్న రిలేషన్ ఎంత సీరియస్ అన్నది తెలుస్తుంది. ముఖ్యంగా మీతో తాత్కాలిక బంధంతో వారు రిలేషన్ షిప్ లో ఉన్నారని చెప్పే 7 సంకేతాలు ఇవే. మొదటిది ఫ్యూచర్ గురించి సంభాషణ చేయరు. ఆరోగ్యకరమైన వాతావరణం ఉండదు. భాగస్వామితో పంచుకునే ఫ్యూచర్ గురించి సంభాషించడం అనేది ప్రాధాన్యత కలిగి ఉంటుంది. కానీ అలాంటి సంభాషణలు లేకపోతే ఆ బంధం ఎప్పటికీ నిలబడదు. ఇంకా కమిట్మెంట్ లో లోపం స్పష్టంగా కనిపిస్తుంది. వారు మీకు చెప్పిన మాటలు. చేస్తున్న పనులు ఇవన్నీ కూడా అంత కమిటెడ్ గా అనిపించవు. మిమ్మల్ని నెమ్మదిగా వారి జీవితంలోకి చేర్చుకునే ప్రయత్నం చేయకపోతే. వారు మిమ్మల్ని వారి కుటుంబ సభ్యులకు మరియు స్నేహితులకు పరిచయం చేయడానికి సమయాన్ని వెచ్చించకపోతే ఏదో జరుగుతుందని గుర్తించాలి. ఆ ప్రయత్నం చేయకపోతే మాత్రం మీతో అతను సీరియస్ రిలేషన్ షిప్ లో లేరని అర్థం చేసుకోవాలి. మీతో జీవితం పంచుకునే భాగస్వామి తమకు ఇష్టమైన సినిమాలు మిగతా విషయాల గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తారు. కానీ వారు మీ ఫోటోలను మీ విషయాలను పోస్ట్ చేయడానికి సాహసించరు.మీతో వారు ప్రవర్తిస్తున్న తీరు మీతో వారు అంత సీరియస్ రిలేషన్ షిప్ ఉండట్లేదని అర్థమవుతుంది. అంతేకాదు వారు ఏం చేసినా సరే మీరు అంత సౌకర్యవంతంగా ఉండలేరు. ఏదో విషయంలో మిమ్మల్ని వారు ఇబ్బంది పెడుతుంటారు. మీ మధ్య సరైన సంభాషణలు ఉండవు. ఏదైన బంధం బలపడటానికి రిలేషన్ షిప్ స్ట్రాంగ్ అవడానికి సంభాషణలు చాలా అవసరం. అలాంటిది సభాషణలు లేకపోవడం అనేది దూరం అయ్యేందుకు మొదటి స్టెప్ అని చెప్పొచ్చు. కేవలం వాళ్లకు కన్వినెంట్ గా ఉండే పనులు ఆ టైం లోనే మీతో వారు క్లోజ్ గా ఉంటారు.

# నరక చతుర్ధశిని ఎప్పుడు జరుపుకుంటారు..



దీపావళి ముందు రోజు నరక చతుర్దశి పండుగను జరుపుకుంటారు. కొంతమంది ముఖ్యంగా ఉత్తరాదివారు ఛోటీ దీపావళి కూడా ఈ రోజునే జరుపుకుంటారు. ఇది ప్రతి సంవత్సరం ఆశ్వయుజ బహుళ చతుర్దశి రోజు వస్తుంది.నరక చతుర్దశిని కాళీ చౌదాస్ , నరక్ చౌదాస్ , రూప్ చౌదాస్ , చోటి దీపావళి అని కూడా పిలుస్తారు. పంచాంగం ప్రకారం ఈ సంవత్సరం నరక చతుర్దశి నవంబర్ది 11వ తేదీ శనివారం జరుపుకోనున్నారు. హిందూ మతంలో నరక చతుర్దశికి చాలా ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. నరక చతుర్దశి రోజున లక్ష్మీదేవి ఇంటికి వస్తుందని.. దీంతో ఇంట్లో దారిద్ర్యం తొలగిపోతుందని నమ్ముతారు. నెగెటివ్ ఎనర్జీ ప్రభావం తగ్గి ఇళ్లల్లో సానుకూలత వ్యాపిస్తుంది. నిజానికి నరక చతుర్దశిని జరుపుకోవడం వెనుక ఒక పురాణ కథ ఉంది. నరక చతుర్దశిని జరుపుకోవడం వెనుక అనేక పురాణ కథలు ఉన్నాయి. హిందూ విశ్వాసం ప్రకారం, ఈ రోజున విష్ణువు అవతారమైన శ్రీకృష్ణుడు తన భార్య సత్యభామతో కలిసి నరకాసురుడు అనే రాక్షసుడిని సంహరించాడు. అనంతరం శ్రీకృష్ణుడు నరకాసురుని చెరసాలలో బంధించబడిన 16 వేల మంది స్త్రీలను, మునులను విడిపించాడు. తాము రాక్షసుడి పాలనలోని కష్టాలనుంచి విముక్తి పొందిన ఆనందంలో ప్రజలు నరక చతుర్ధి జరుపుకునే సంప్రదాయం మొదలైంది. ప్రతి సంవత్సరం దీపావళి ముందు రోజుని నరక చతుర్దశిగా జరుపుకుంటారు. ఛోటీ దీపావళి లేదా నరక చతుర్దశి రోజున ఇళ్లలో దీపాలు వెలిగించే సంప్రదాయం ఉంది. మత విశ్వాసాల ప్రకారం ఈ రోజున యమ ధర్మ రాజు పేరుతో దీపం వెలిగిస్తారు. ఈ రోజున యముడిని పూజించడం వల్ల అకాల మృత్యుభయం తొలగిపోయి సర్వ పాపాల నుంచి విముక్తి లభిస్తుందని చెబుతారు. జీవితంలోని కష్టాల నుండి విముక్తి పొందడానికి యముడి పేరుతో సాయంత్రం యమ దీపం వెలిగిస్తారు. అంతేకాకుండా ఇంటి తలుపులకు ఇరువైపులా దీపాలు వెలిగిస్తారు. ఈ రోజున యమ ధర్మ రాజు అనుగ్రహం కోసం ఇంట్లో దీపం వెలిగించి పూజించడం శుభప్రదంగా భావిస్తారు.

# ఈ రాశుల వారు అదృష్టవంతులా?

ప్రతి కుటుంబంలో అన్నదమ్ముల, అక్కచెల్లెల బంధం, అనుబంధం గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రతి ఒక్కరి జీవితంలో తోబుట్టువులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. కొంత మంది జీవితంలో తోబుట్టువులతో బంధం బలంగా ఉంటుంది. మరికొందరు జీవితంలో తోబుట్టువుల మధ్య బంధం నీటిమీద తామరబొట్టులా ఉంటుంది. అయితే ఈ రాశులకు చెందిన వ్యక్తులు తమ తోబుట్టువులను చాలా ప్రేమిస్తారు. జీవితంలో ఒక స్పెషల్ పేజీ ఇచ్చి ప్రత్యేకంగా చూసుకుంటారు. ఆ రాశులు ఏమిటో తెలుసుకుందాం..

మకర రాశి: ఈ రాశి వారు కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అంతే కాదు వీరు తమ తోడబుట్టిన వారిని ఎంతో ప్రేమగా చూస్తారు. అంతేకాదు వీరు తమ తోబుట్టువులు సురక్షితంగా, సంతోషంగా , క్షేమంగా ఉండేలా చూసుకుంటారు. అలా ఉన్నారని ఉన్నారని నిర్ధారించుకోవడానికి చాలా కష్టపడతారు. వృషభ రాశి: ఈ రాశి వారి విశ్వసనీయతకు ప్రసిద్ధి చెందింది. వీరు తమ తోబుట్టువుల సంబంధాలను సీరియస్‌గా తీసుకుంటారు. మద్దతు, ఆచరణాత్మక సలహాలను తమ తోబుట్టువులను అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు.మిథున రాశి: ఈ రాశి వారు అద్భుతమైన కమ్యూనికేషన్ స్కిల్స్‌కు ప్రసిద్ధి చెందారు. వీరు తమ తోబుట్టువులతో బలమైన బంధాన్ని కలిగి ఉంటారు. తమ సోదర సోదరీమణులతో మాట్లాడడానికి, వారితో ఆలోచనలు, అనుభవాలను పంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు.

తుల రాశి : ఈ రాశివారి సంబంధాల్లో సామరస్యాన్ని, సమతుల్యతను విలువైనదిగా భావిస్తారు. ఇది తమ తోబుట్టువుల బంధాలకు విస్తరించి వారిని కూడా చాలా విలువైన వారీగా భావిస్తారు. తమ మధ్య ఏర్పడిన విభేదాలను పరిష్కరించడానికి, కుటుంబంలో శాంతియుత, సహజ వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తారు. కన్య రాశి: ఈ రాశి వారు చాలా శ్రద్ధాపరులు. వివరాలకు ప్రాధాన్యతనిస్తారు. తమ తోబుట్టువుల అవసరాలు, శ్రేయస్సుపై చాలా శ్రద్ధ చూపుతారు. కుటుంబంలో బాధ్యతాయుతంగా .. వ్యవస్థీకృతంగా కనిపిస్తారు.సింహ రాశి : ఈ వారు తమ తోబుట్టువుల పట్ల విధేయతను, రక్షణను కలిగి ఉంటారు. తన కుటుంబం గురించి గర్వపడుతూ ఉంటారు. అవసరం అయితే తన సోదరులు, సోదరీమణులను రక్షించడానికి తమ మద్దతు ఇవ్వడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాడు. ఈ రాశి వారి తోబుట్టువుల పట్ల శ్రద్ధ వహించే సహజ ధోరణిని కలిగి ఉన్నప్పటికీ.. వ్యక్తి గత వ్యక్తిత్వం మారుతుందని గుర్తుంచుకోవాలి. తోబుట్టువుల సంబంధాలు ప్రత్యేకమైనవి .. అయితే కొన్ని సార్లు అనేక అంశాలచే ప్రభావితమవుతాయి.



తెలుగు దినపత్రిక


పీపుల్స్ మోటివేషన్

People's Motivation



### అభినందనలు తెలిపిన అల్లు అరవింద్

సౌత్ ఇండియా ఫిలిం ఫెస్టివల్ హైదరాబాద్‌లో వేడుకగా జరిగింది. అగ్ర కథానాయకుడు చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేశారు. చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చినందుకుగాను సినీ ప్రముఖులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. చిరు గురించి నిర్మాత అల్లు అరవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ కుటుంబం నుంచి ఎంతోమంది ఇండస్ట్రీలోకి అడుగుపెట్టేందుకు బాట వేసింది ఆయనేనన్నారు. 'పవన్‌కల్యాణ్ నుంచి అల్లు శిరీష్ వరకూ.. అందరూ ఆయన వేసిన బాటలో నడుస్తూ సినీ పరిశ్రమలో కెరీర్ నిర్మించుకున్నారు. అంత పెద్ద రహదారి వేశారాయన అని అన్నారు. ఎంతో మంది యువ నటీనటులకు ఆయన స్ఫూర్తిగా నిలిచారన్నారు. చిరంజీవి సినీ కెరీర్, ఆయన ఎదుర్కొన్న సవాళ్లపైనా మాట్లాడారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, ఆహా సంస్థలు సంయుక్తంగా సౌత్ ఇండియా ఫిలిం ఫెస్టివల్‌ని నిర్వహించాయి. శుక్రవారం ఉదయం జరిగిన చర్చా కార్యక్రమాల్లో సినీ ప్రముఖులు, విమర్శకులు, విశ్లేషకులు పాల్గొన్నారు. నిర్మాత స్వప్న దత్, ఎస్‌కేఎన్, సుస్మితా కొణిదెల, ఆనంద్ దేవరకొండ తదితరులు పాల్గొని.. తమ తదుపరి చిత్రాల విశేషాలు పంచుకున్నారు. సినీ రంగంలో వస్తోన్న మార్పులపై అభిప్రాయాలు తెలియజేశారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో యువ నటీనటులు సందడి చేశారు. తేజ సజ్జా డ్యాన్స్‌తో అలరించారు.



## రాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్

టాలీవుడ్ నటుడు గోపీచంద్ మరో సాహసం చేయబోతున్నాడు. ప్రభాస్‌కు 'రాధేశ్యామ్' వంటి భారీ డిజాస్టర్ సినిమాను ఇచ్చిన రాధాకృష్ణతో తన తర్వాతి సినిమా చేయనున్నాడు. రాధాకృష్ణ దర్శకుడిగా పరిచయం అయ్యింది గోపీచంద్ సినిమాతో అన్న విషయం తెలిసిందే. రాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్ హీరోగా వచ్చిన చిత్రం జిల్. యూవీ క్రియేషన్స్ నిర్మించిన ఈ చిత్రం 2015లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా ఇచ్చిన విజయంతో ప్రభాస్‌తో రాధేశ్యామ్ సినిమా చేశాడు రాధాకృష్ణ. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది. అయితే చాలారోజుల తర్వాత రాధాకృష్ణ ఓ సినిమా చేయబోతుండగా.. ఈ మూవీలో గోపీచంద్ హీరోగా నటించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ మూవీ స్టోరీ లైన్‌ను గోపీచంద్‌కు వినిపించగా అతడు ఓకే చేసినట్లు టాక్. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను కూడా యూవీ క్రియేషన్స్ నిర్మించనుంది.

## ఓటిటి బిజినెస్‌లోకి ఎన్టీఆర్



టాలీవుడ్ స్టార్ హీరోలు సినిమాలే కాకుండా ఇతర బిజినెస్‌ల్లోకి ఎంటర్ అవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మహేష్ బాబు, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్ థియేటర్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ సాధించారు. అయితే తాజాగా మరో స్టార్ హీరో మూవీ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఓటీటీ బిజినెస్‌లోకి ఎంటర్ అవుతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఓ ఓటీటీ సంస్థ తారక్ కు భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఓటీటీకి చెందిన నిర్వహాకులు టాక్ షో ఒకటి ప్రారంభిస్తున్నామని దీనికి హోస్ట్ గా తారక్ వ్యవహరించాలని కోరినట్లు టాక్. అయితే ఈ షోకు రెమ్యునరేషన్ ఇవ్వడమా లేదా ఓటీటీలో భాగస్వామ్యం ఇవ్వడమా అనే దానిపై చర్చ జరుగుతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై తారక్ నుంచే రెస్పాన్స్ రావాల్సి ఉంది. సినిమాల విషయానికి వస్తే.. తారక్ ప్రస్తుతం కొరటాల శివతో దేవర అనే సినిమా చేస్తున్నాడు. ఈ చిత్ర దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా అనంతరం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాడు తారక్.

## 90ఏళ్లు పూర్తి చేసుకున్న చిత్ర పరిశ్రమ




**మలేషియా వేదికగా వేడుకలు: మంచు**

తెలుగు చలన చిత్ర పరిశ్రమ 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. ఈ వేడుకల ద్వారా ఫండ్ రైజ్ చేయనున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న 'మా' సభ్యుల బాగోగుల కోసం వాటిని ఉపయోగించనున్నామన్నారు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ శనివారం ఉదయం నిర్వహించిన మీడియా సమావేశంలో మంచు మాట్లాడారు. మలేసియా వేదికగా జులై నెలలో వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సినీ పెద్దలతో చర్చించి.. వారి ఆశీస్సులు తీసుకుని తేదీని ప్రకటిస్తాం. ఈ మేరకు జులైలో షూటింగ్‌లకు మూడు రోజులపాటు సెలవులు ఇవ్వాలని కోరాం. దీనిపై ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు సానుకూలంగా స్పందించారు. దేశంలోని ఐదు అసోసియేషన్లతో 'మా' ఒప్పందం చేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమ ఘన కీర్తిని చాటి చెప్పేందుకే ఈ వేడుకల నిర్వహణ అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఇప్పుడు గొప్ప దశలో ఉంది. ఈ సమయంలో నటీనటులుగా ఉన్నందుకు గర్వపడుతున్నా. చిరంజీవికి పద్మవిభూషణ్ రావడం గర్వించాల్సిన విషయం అని మంచు తెలిపారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com